క్లుప్తంగా

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి

జామి: కుమరాం గ్రామంలోని ఐశ్వర్య లక్ష్మీనరసింహ ఆలయంలో ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని వివిధ పుష్పాలు, తులసీ దళాలతో అలంకరించారు. సహస్రనామ అర్చన, అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

నేడు తెట్టంగి సచివాలయ భవనం ప్రారంభం



ప్రారంభోత్సవానికి సిద్ధమైన సచివాలయ భవనం

గుర్ల: మండలంలోని తెట్టంగి గ్రామ సచివాలయ నూతన భవనాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించనున్నారని ఎంపీడీఓ బి. వెంకటరమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివా లయ భవనాన్ని రూ.40 లక్షలతో నిర్మించినట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎం రమేష్, తదితరులు

శృంగవరపుకోట: రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎస్. కోట ఆర్టీసీ డిపో మేనేజర్(డీఎం) కె.రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'రహదారి భద్ర త' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు డీఎం రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు. అంతకుముందు ట్రాఫిక్ నియమావళి, ప్రమాదాలు, వాటికి గల కారణాలు, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టం వంటి అంశాలను డీఎం వివరించారు.

దివ్యాంగులకు మేలు


కె.చంద్రరావు, ఎస్టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

గజపతినగరం: ఎస్సీ, ఎస్టీ, బీసీ దివ్యాంగులకు టెట్ పేపర్–2 రాసేందుకు డిగ్రీలో 50 శాతం మార్కులు తప్పనిసరి అన్న నిబంధనను ప్రభుత్వం తొలగించడంపై ఎస్టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.చంద్రరావు హర్షం వ్యక్తంచేశారు. గజపతినగరం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. డీఎస్సీకి డిగ్రీలో 40 శాతం, ఇంటర్మీడియట్‌లో 50 శాతం, ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో రెండేళ్ల డిప్లమో, లేదా 50 శాతం మార్కులతో సీనియర్ సెకెండరీతో పాటు నాలుగేళ్ల ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిగ్రీ ఉంటే సరిపోతుందని చెప్పడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ దివ్యాంగులకు 5 శాతం మార్కుల సడలింపు ఇవ్వడం ప్రభుత్వం దివ్యాంగులకు కల్పించిన వరంగా పేర్కొన్నారు.

నేడు 'గ్రామసందర్శన' ప్రారంభం

జామి: వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకుల 'గ్రామసందర్శన' కార్యక్రమం మండలంలోని గొడికొమ్ము గ్రామంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం ప్రారంస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ శుక్రవారం తెలిపారు. గొడికొమ్ము గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరిస్తారని పేర్కొన్నారు.అలాగే గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారని, అనంతరం గొడికొమ్ము మధుర గ్రామం శింగవరంలో పర్యటిస్తారని చెప్పారు.

వలంటీర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ


వలంటీర్లకు మొబైల్ ఫోన్లు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: మండలంలోని 6సచివాలయాల పరిధిలోని ఆరుగురు గ్రామవలంటీర్లకు ప్రభుత్వం సమకూర్చిన మొబైల్ ఫోన్లను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు శుక్రవారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎస్.హరిహర రావు, ఏఓ డి. వెంకటరమణ తదిరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం


బొండపల్లి: బొండపల్లి హైస్కూల్‌లో విద్యార్థినులతో ఆల్బెండజోల్ మాత్రలు మింగిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, అడిషనల్ డీఎంహెచ్ఓ రాణి

పిల్లల కడుపులో చేరిన నులిపురుగులను ఆల్బెండజోల్ మాత్రలతో నిర్మూలించవచ్చని, నులిపురుగులను నివారిస్తేనే పిల్లలు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వైద్యాధికారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు శుక్రవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. రెండేళ్ల వయసులోపు పిల్లలతో అర్ధమాత్ర, 3 నుంచి 19 ఏళ్ల లోపు వయసు వారితో 400 ఎంజీ మాత్రను మధ్యాహ్నం భోజనం తర్వాత మింగించా రు. ఈకార్యక్రమాన్ని పీహెచ్‌సీల వైద్యులు, జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌ వర్క్


శృంగవరపుకోట: ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యాధికారి బి.శిరీష


చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు మాత్రలు అందజేస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష తదితరులు


కొత్తవలస: వియ్యంపేట గురుకులంలో విద్యార్థినులతో మాత్రలు మింగిస్తున్న వైద్యాధికారి గోపాలకృష్ణ, తదితరులు


లక్కవరపుకోట :జమ్మాదేవిపేట జ్యోతిరావు పూలే పాఠశాలలో విద్యార్థినులతో మాత్రల మింగిస్తున్న వైద్యసిబ్బంది, ఉపాధ్యాయినులు


గజపతినగరం: గజపతినగరం బాలుర హైస్కూల్‌లో విద్యార్థులతో మాత్రలు మింగిస్తున్న హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది


కొత్తవలస: కొత్తవలసహైస్కూల్‌లో విద్యార్థులకు మాత్రలు అందజేస్తున్న ఎంపీడీఓ రమణయ్య, ఎంఈఓ శ్రీనివాసరావు


వేపాడ: వేపాడ హైస్కూల్‌లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేస్తున్న ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు


జామి: జామి ఉన్నతపాఠశాలలో విద్యార్థులతో మాత్రలు మింగిస్తున్న ఎంపీడీఓ తిరుమలరావు


గజపతినగరం రూరల్: పురిటిపెంట బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో మాత్రలు మింగిస్తున్న ఎంపీడీఓ జయంతి, తదితరులు


గజపతినగరం: గజపతినగరం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులతో మాత్రలు మింగిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆసరా సంబరాల ఏర్పాట్లపై సమీక్ష


నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల ఏర్పాట్లుపై మండల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. కోమటిపల్లి రైల్వే గేటు సమీపంలోని లేఅవుట్ వద్ద సభాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం నాయకులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఆసరా సంబరాలు ప్రారంభమవుతాయని చెప్పారు. డ్వాక్రా సంఘాల మహిళలు 12వేలకుపైగా హాజరవుతారని, ఏఒక్కరికి ఇబ్బంది కలగకుండా కుర్చీలు, తాగునీరు, తగినన్ని భోజనాలు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ ముత్యాలనాయుడు, ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, మండల జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

కోమటిపల్లి వద్ద ఆదివారం నిర్వహించనున్న ఆసరా సంబరాలకు సంబంధించిన ఏర్పాట్లను ఎంపీపీ గేదెల సింహా ద్రి అప్పలనాయుడు, స్థానిక ఎంపీటీసీ మంత్రి అప్పలనాయుడు, పెదమానాపురం, ఎస్.భూర్జవలస ఎస్ఐలు శిరీష, లక్ష్మీప్రసన్నకుమార్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. వాహనాల పార్కింగ్, భోజనాల కౌంటర్లు, సభా వేదిక స్థలాన్ని పరిశీలించారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు దత్తి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

బొండపల్లి: ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా బి.రాజేరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి ఆరోగ్యపరిరక్షణే ధ్యేయంగా ప్రజలకు వైద్య సేవలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరింత చేరువ చేశారన్నారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలు అందుతు న్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలు వైద్యం చేయించుకునేందుకు ఇది వరకు ఉన్న రూ.5 లక్షల వ్యయపరిమి తిని సీఎం జగన్ రూ.25 లక్షలకు పెంచారన్నారు. శిబిరంలో 350 మందికి దేవుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సత్యవతి, సిబ్బంది వివిధ వైద్య పరీక్ష లు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు,కళ్లద్దాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధుడికి కళ్లద్దాలు, మందుల కిట్ అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, వైద్య సిబ్బంది

గృహనిర్మాణాలకు సకాలంలో బిల్లులు


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మీ నారాయణ

వేపాడ: గృహనిర్మాణాలకు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తోందని, లబ్ధిదారులు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ సూ చించారు. హౌసింగ్‌డే సందర్భంగా సోంపురంలో గృహ లబ్ధిదారులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. గ్రామంలో 46 గృహాలు మంజూరు కాగా 37మంది నిర్మాణాలను పూర్తిచేశారని, 9 నిర్మా ణాలు వివిధస్థాయిలో ఉన్నాయని ఏఈ అప్పలనాయుడు వివరించారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తోందని చెప్పారు.ఈటీపీఆర్డీ జి.ఉమ, సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ ఏ.సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి


దత్తిరాజేరు: బీఎల్ఓల సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్ఓ ప్రమీలాగాంధీ

దత్తిరాజేరు: త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ సుదర్శన్, బీఎల్ఓలకు ఈఆర్ఓ ప్రమీలాగాంధీ సూచించారు. మండలంలోని బీఎల్ఓలతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆమె సమావేశ మయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, అలా లేని కేంద్రాలను గుర్తించాలని చెప్పారు. ఓటర్ల నమోదు, జాబితాలో సందేహాల నివృత్తి కోసం వచ్చే రాజకీయ పార్టీల నాయకులతో మర్యాదగా మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు.

పోలింగ్ కేంద్రం సందర్శన


వేపాడ: మండలంలోని సోంపురం పోలింగ్ కేంద్రాన్ని ఎంఈఓ బాలభాస్కరరావు శుక్రవారం సందర్శించారు. కేంద్రంలో సదుపాయాలను పరి శీలించారు.అనంతరం ఆకులసీతంపేట ప్రాథమిక పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల వర్క్ బుక్స్, రికార్డులను పరిశీలించారు.

సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక

శృంగవరపుకోట: మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ నివేదికలపై జిల్లా డ్వామా పీడీ జి.ఉమాపరమేశ్వరి నేతృత్వంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజావేది క నిర్వహించారు. మండలంలో 1,913 పనులు చేశామని, వేతనదారులకు వేతనాల రూపంలో రూ.13,96,36,335, మెటీరియల్ కాంపోండ్ పనులకు రూ.2,39,98,388 ఖర్చు చేసినట్లు అధికారులు వివరించారు.మండల వ్యాప్తంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు వివరించారు. కొన్ని పనులకు సంబంధించి అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేసి, మిగిలిన పనులు పూర్తిచేయాలని, పనులు చేయని పక్షంలో సూచించిన మొత్తం రికవరీ చేయాలని ఆదేశించారు. కొన్ని గ్రామాలకు సంబంధించిన పనులపై ఆయా గ్రామాల పెద్దలు అభ్యంతరాలు వ్యక్తం చేయగా, తగిన చర్యలు సూచించి పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా విజిలెన్స్ అధికారి వెంకటరమణ, అంబుడ్స్ పర్సన్ ఎస్.అన్నపూర్ణ, డీఆర్డీఏ ఏపీఓ రమేష్, అడిషనల్ పీడీలు జనార్దన్, శారదాదేవి, ఎంపీడీఓ సాంబశివరావు, ఎస్ఆర్పీ మాధవరావు, ఏపీఓ కె.తిరుపతి, జేఈ కె.అప్పారావు, ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి పలు గ్రామాల ప్రజలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజావేదిక నిర్వహిస్తున్న పీడీ ఉమాపరమేశ్వరి, తదితరులు

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం


పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవంలో ఉపాధ్యాయులు

శృంగవరపుకోట: పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక మండల విద్యావనరుల కేంద్రం ప్రాంగణంలో మండల పీఆర్టీయూ శాఖ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించారు. ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐ.అశోక్‌రాజు, కార్యని ర్వాహక సభ్యులు కె.మోహన్‌రా జ్, అల్లు సురేష్ కేక్ కట్ చేసి ఉపాధ్యాయులకు పంచి పెట్టారు. అశోక్‌రాజు మాట్లాడు తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తోందన్నారు. పీఆర్టీయూ మండలశాఖ అధ్యక్షుడు జి.సూరిబాబు, కార్యదర్శి అప్పారావు, గౌరవాధ్యక్షుడు డి.వి.సూర్యనారాయణ, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

బిందు సేద్యం యూనిట్‌ల పరిశీలన

వేపాడ: మండలంలోని పెదదుంగాడ, వావిలపాడు, వీలుపర్తి గ్రామాల్లో రైతులకు రాయితీపై అంద జేసిన బిందు(డ్రిప్), తుంపర(స్ప్రింకర్ల) సేద్యం యూనిట్‌లను జిల్లా ఏపీఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు, తుంపర పరికరాలతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ పరికరాలను ప్రభుత్వం రాయితీపై అందజేస్తోందని, మోటారు బోర్లు ఉన్న చిన్న,సన్న కారు రైతులు ఈ పరికరాల కోసం తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


పెదదుంగాడలో బిందు సేద్యం యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ

టీడీపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి..?

- మంత్రి బొత్స సత్యనారాయణను విమర్శించేస్థాయి కిమిడి నాగార్జునకు లేదు
- చీపురుపల్లి నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా మంత్రి బొత్స చేసిన అభివృద్ధి కనిపిస్తుంది


విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు

చీపురుపల్లిరూరల్: చీపురుపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కా ర్యాలయంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీడీపీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రెస్‌మీట్‌లో మంత్రి బొత్స సత్యనారాయణపై చేసిన అనుచిత వాఖ్యలను ఖండించారు. మంత్రి బొత్సను విమర్శించేస్థాయి నాగార్జునకు లేదని, ముందు మాట్లాడే విధానం తెలుసుకోవా లని నాగార్జునకు హితవు పలికారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో బొత్స పని చేశారని, ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా పని చేస్తున్నారని, అప్పుడు, ఇప్పుడు ఆయనకు ఏశాఖ అప్పగించినా సమర్థంగా పనిచేశారని అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలకు తాగునీరు,సాగునీటిని అందించిన ఘనత మంత్రి బొత్సకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో 14 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి వ్యవసాయ పంపుసెట్లకు, ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ అందేలా చేశారన్నారు. గ్రామాలకు కోట్ల రూపాయలతో తారురోడ్లు నిర్మించారని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలు కూడా ఆయన కృషితోనే ఏర్పాటయ్యాయని చెప్పారు. ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన రెవెన్యూ డివిజన్‌ను సాధించిన ఘనత మంత్రి బొత్సకే దక్కుతుందన్నారు. చీపురుపల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి రూ.34 కోట్లు నిధులను తాజాగా మంజూరు చేయించారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా మంత్రి బొత్స చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. సీఎం జగన్ నాయకత్వంలో విద్యా శాఖ మంత్రిగా విద్యా వ్యవస్థలో బొత్స ఎన్నో మార్పులు తీసుకువచ్చారన్నారు. నాడు–నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని, విద్యారంగంలో తీసుకువచ్చిన సంస్కరణలు, విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. నియోజకవర్గంలో టీడీపీ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పా లని, మీ అమ్మ మృణాళిని మంత్రిగా,ఎమ్మెల్యేగా పనిచేశారని, ఆ సమయంలో ఏమి అభివృద్ధి చేశారని నాగార్జునను ప్రశ్నించారు. మీనాన్న,మీ పెదనాన్న ఎన్నో ఏళ్లు మంత్రిగా, ఎంపీగా ఉండి ఆయా నియో జకవర్గాల అభివృద్ధిని గాలికొదిలేసి సర్వనాశనం చేశారన్నారు. మీసొంతూరు రేగిడి ఆమదాలవలసను ఏమి అభివృద్ధి చేశారని, కనీసం రోడ్డు సదుపాయం కూడా కల్పించలేకపోయరని విమర్శించారు. మీరు చెప్పేవన్నీ అబద్ధాలేనని, గౌరవంగా మాట్లాడటం నేర్చుకోవాలని, మరోసారి మంత్రి బొత్సపై చవకబారు, తెలివితక్కువ మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చందక గురునాయుడు,పతివాడ రాజా రావు, రేవల్ల సత్తిబాబు, కర్రోతు రమణ,మీసాల సీతారాం,పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థుల కోసమే ఎల్‌ఈపీ

కొత్తవలస: ప్రభుత్వ పాఠశాలల్లోని 6,7,8తరగతుల విద్యార్థుల్లో చదువులో వెనుకబడిన వారికోసం ప్రత్యేకంగా లెర్నింగ్ ఇప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(ఎల్‌ఈపీ) నిర్వహిస్తున్నామని ఎంఈఓ జి.శ్రీదేవి తెలిపారు. వీరభద్రపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎల్‌ఈపీ అమలు తీరును శుక్రవారం ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. 20 రోజులుగా రోజుకో పాఠశాలకు మండల రిసోర్స్‌పర్సన్‌లతో కలిసి వెళ్లి కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, ఉపాధ్యా యు లకు సూచనలు సలహాలు ఇస్తున్నామని పేర్కొన్నా రు. ఈనెల 20వ తేదీన రాష్ట్ర బృందం మండలంలో ని పర్యటించి కార్యక్రమం అమలు తీరును పరి శీలించనుందని చెప్పారు. ఆర్పీలు సన్యాసిరావు,మోహన్‌రావు, హెచ్‌ఎం శివాజీ పాల్గొన్నారు.


ఎల్‌ఈపీ అమలు తీరును పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీదేవి

గురుకులంలో తనిఖీలు


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ జయంత్ కుమార్, ప్రజాప్రతినిధులు

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట న్యూకాలనీలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహాన్ని ఎంపీడీఓ పి.జయంత్‌కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. హాస్టల్‌లో సదుపాయాల పై విద్యార్థినులను ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనాలు అందించాలని వార్డెన్ ఎస్.కృష్ణవేణికి సూచించారు.తుమికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాథరావు,పురిటి పెంట వైస్ సర్పంచ్ మండల సురేష్, నాయకులు రేగ సురేష్, పప్పల గురునాయుడు, సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.